నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 13 డిసెంబర్ 2023 | www.navatelangana.com

మంత్రిని కలిసిన హనుమకొండ జిల్లా కలెక్టర్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హను మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం హుస్నాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యేగా గెలిచి నూతనంగా మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.



అంగన్వాడీ సెంటర్‌కు నీటి శుద్ధి యంత్రం అందజేత

నవ తెలంగాణ- గజ్వేల్: గజ్వేల్ పట్టణంలోని 11 అంగన్వాడీ సెంటర్‌కు కే సోమేశ్వర్ నీటి శుద్ధి యంత్రం అందజేశారు. విద్యార్థులకు రోజు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు తనవంతు కృషి చేసినట్లు చెప్పారు. మంగళవారం కుటుంబ సభ్యులతో వచ్చి ఈ కానుకను అంగన్వాడీ సెంటర్ టీచర్ మనోరమ్మకు అందించారు. ఈ సందర్భంగా సోమేశ్వర్ కుటుంబానికి టీచర్ కృతజ్ఞతలు తెలిపారు.



20న బెజ్జంకి క్రికెట్ లీగ్ ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జంకి : గత కొద్ది ఎండ్లుగా నిర్వహిస్తున్న బెజ్జంకి క్రికెట్ లీగ్ పోటీలు ఈ నెల 20 నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. క్రికెట్ లీగ్ పోటీల్లో పాల్గొనే జట్లు ఈ నెల 17 వరకు తమ వివరాలను నమోదు చేసుకోవాలని నిర్వహాకులు తెలిపారు. వివరాలకు 9490448271, 7093666546, 8897841366 పోన్ నంబర్లను సంప్రదించాలని పెర్కొన్నారు.

పౌల్ట్రీ రైతు కుదేలు

- తీవ్ర నష్టాల్లో పౌల్ట్రీ రైతులు • పట్టించుకోని అధికారులు • ఆదుకోవాలని వేడుకోలు

నవ తెలంగాణ- గజ్వేల్ : పౌల్ట్రీ రంగం కుదేలవుతోంది. మూడు నెలల క్రితం కోడి(లైవ్ బర్డ్) ధర రూ.105 పలకగా, నేడు రూ.50కి పడిపోయింది. తీవ్ర నష్టాలతో రైతులు కలవరపడుతున్నారు. సొంతంగా పరిశ్రమ నడుపుకుంటున్న వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఉత్పత్తి భారీగా పెరడగం.. కార్పొరేట్ల మాయాజాలం ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. కోళ్ల ఉత్పత్తుల్లో తెలంగాణ, ఏపీల్లోనే అగ్రగామిగా వర్ధిల్లుతున్న ఉమ్మడి మెదక్ జిల్లాలో పౌల్ట్రీ రంగం పరిస్థితి ఇలా ఉంది. ఉమ్మడి మెదక్ జిల్లా (సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్)లో వ్యవసాయ రంగం తర్వాత రెండో అతి పెద్ద పరిశ్రమగా పౌల్ట్రీ వెలుగొందుతోంది. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లోనే అత్యధికంగా ఉత్పత్తులను అందిస్తున్న జిల్లాగా ఈ ప్రాంతం ఖ్యాతి గడించింది. ప్రతి నెలా ఇక్కడ వెయ్యి కోట్ల మేర లావాదేవీలు సాగుతుంటాయి. ఇంతటి ప్రాధాన్యత గల ఈ పరిశ్రమ నేడు కుదేలవుతోంది. వేలాది మంది రైతులు సుగుణ, వెంకటేశ్వర, డైమండ్, జాహ్నవి, జానకీ, ఎస్ఆర్, స్నేహా ఇంటిగ్రేటెడ్ సంస్థల భాగస్వామ్యంతో పౌల్ట్రీ పరిశ్రమ నడుపుతున్నారు. ఈ సంస్థలతో పరిశ్రమను నడుపుకోవాలనుకుంటే రైతులు షేడ్ లేబర్, కరెంట్, నీరు వంటి మౌలిక వసతులను కల్పించాల్సి ఉంటుంది. ఆ సంస్థల నుంచి చిక్స్ అందించి వాటికి 45 రోజుల వ్యవధికోసం మందులు దాణా అందుతుంది. ఒక్కో బర్డ్ సగటున రెండు కిలోలకుపైగా తూకం వస్తుంది. ఈ స్థాయికి వచ్చే వరకు సంస్థలు రెండు కిలోల కోడిపై రూ.180కిపైగా ఉత్పత్తి వ్యయం కింద ఖర్చు చేస్తున్నాయి. ఇందులో భాగంగానే చిక్స్ (కోడిపిల్ల) రూ.40, దాణాకు (కోడి పెరిగేంతవరకు) కిలోకు రూ.81 చొప్పున రూ.100, ఇతర ఖర్చులు మరో రూ.4కుపైగా మొత్తం రూ.180 ఒక్కో కోడి పిల్లపై ఖర్చు చేస్తున్నారు. మార్కెట్లో చికెన్ ధరతో సంబంధం లేకుండా రైతులకు ఒక్కో కోడిపై కిలోకు రూ.5-6 చెల్లిస్తాయి. నిర్వహణ బాగుంటే మరో 50పైసలు అదనంగా చెల్లిస్తారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ సంస్థల ఒప్పందం ప్రకారం ఉత్పాదక వ్యయం భారీగా పెరిగితే మాత్రం రైతులు నష్టాలు భరించాల్సి ఉంటుంది. 5 శాతం కోళ్లకంటే ఎక్కువగా మృత్యువాతపడితే నష్టాలను రైతులే భరించాలి. విద్యుత్ చార్జీల రూపేణ 5 వేల కోడిపిల్లల సామర్థ్యం కలిగిన షెడ్కు 45 రోజులకు రూ.5వేలపైనే బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. వీటన్నింటిని మినహాయిస్తే ఈ సంస్థల భాగస్వామ్యంతో కోళ్లను పెంచుతున్న రైతులకూ మిగులుతున్నది అంతంతమాత్రమే. చిక్స్ ధర రూ. 10 అయితే సొంత పరిశ్రమలో ఒక్కోకోడి ఉత్పత్తి చేయడానికి అన్నీ కలుపుకొని రూ.180కిపైగా వరకు ఖర్చవుతున్నది. సుమారు రెండు కిలోలపైగా బరువుండే లైవ్ బర్డ్స్ చికెన్ ధర రూ.210కిపైగా పలికితే నష్టాలు ఉండవు. ధరలు నిలకడగా ఉండటంలేదు. నెలరోజులుగా లైవ్ బర్డ్ ధర కిలోకు కేవలం రూ.50 మాత్రమే పలుకుతున్నది. ప్రస్తుతం చిక్ (కోడిపిల్ల) ధర రూ.40కు పెరగగా, 45 రోజులు పెంచిన లైవ్ బర్డ్ ధర కిలోకు కేవలం రూ.50 మాత్రమే పలకడం రైతులను కుంగదీస్తున్నది. ఇంటిగ్రేటేషన్ కింద ఉన్న రైతులకు సైతం ధరలు గణనీయంగా పడిపోయిన ప్రస్తుత తరుణంలో పారాల్లో ఎక్కువ రోజుల పాటు లిఫ్ట్ చేయ కుండా కోళ్ల ఉండటం వల్ల నిర్వహణ ఖర్చులు పెరిగి పెద్దగా కలిసి రావడం లేదనే చెప్పాలి. మరోవైపు దాణా ధరలు ఏటా పెరుగుతుండటం కూడా రైతు లను కుంగదీస్తున్నది. దాణాలో సోయా, మొక్క జొన్న ఇతర పోషకాల మిశ్రమంగా ఉంటుంది. గత సంవత్సరం కిలోకు రూ.37 పలికిన దాణా ధర ప్రస్తు తానికి రూ. 45కు పెరగటం వల్ల రైతులకు భారంగా మారుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో పౌల్ట్రీ రైతులు దిగులు చెందుతున్నారు.



హుస్నాబాద్‌ను సుందరంగా తీర్చిదిద్దుతా

హుస్నాబాద్‌లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో ఉదయం మార్నింగ్ వాక్ చేస్తూ పట్టణంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలతో, అందరి అభిప్రాయాలతో అభివృద్ధిలో ముందుకు వెళ్దామని తెలిపారు. హుస్నాబాద్‌లో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కోసం అధికారులు స్థల పరిశీల చేయాలని సూచించినట్లు తెలిపారు. ఎల్లమ్మ చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మారుస్తామన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ఇప్పటికే ఎన్నికైన కౌన్సిలర్లు పార్టీల తోటి సంబంధం లేకుండా ఏ సమస్య చెప్పినా వెంటనే స్పందించి తనవంతు అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. పాలకవర్గం తన దృష్టికి తీసుకువచ్చిన రింగ్‌రోడ్డు, సెంట్రల్ లైటింగ్, నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. గౌరవెల్లి నిర్వాసితులకు ఒప్పించి పునరావాసం ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. అంకితభావంతో హుస్నాబాద్‌కు కేంద్రీయ విద్యాలయాన్ని, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి సందర్శించారు. ఆస్పత్రిలోని సేవలపై మరోసారి అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చుక్క.. ముక్కతోనే చుట్టరికం

- లేదంటే బంధాలు దూరమే
- పల్లెల్లో పెరుగుతున్న కల్చరల్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఒకప్పుడు ఇంటికి చుట్టం వస్తే మర్యాద మాములుగా ఉండేది కాదు. దూరం చుట్టమైనా... దగ్గర బంధువైనా ఒకే తీరుగా మర్యాద చేసేవారు. అంతేకాదు కలిగిన కాడికి కడుపు నిండా తినిపించి బంధుత్వానికి బాటలు వేసుకున్నారు. నాడు మర్యాద నాటుకోడి, ఈత కల్లు స్పెషల్. మద్యం మర్యాద చాలా తక్కువే. నేడు బంధాలు, బంధుత్వాలు చుక్క ముక్కతోనే ముడిపడి ఉన్నాయి. చుక్క.. ముక్క లేకుంటే వచ్చిన చుట్టం ఎడమొహంతో వెనుదిరుగున్న సందర్భాలుంటున్నాయి. పేదలు చుక్క ముక్క చుట్టరికంతో అప్పుల పాలు అవుతున్నారు. మర్యాద మంచిగా లేకుంటే అటు వైపు చూడని వైనం. ప్రస్తుతం చుక్క ముక్క చుట్టారికాలే బంధాలు పెంచుకుంటున్నాయి.

ఐతారం వస్తే దావతులే..

ఎనుకట పండుగలు వస్తేనే ఇంట్లో దావత్ సందడి ఉండేది. పెద్ద పండుగలు దసరా, సంక్రాంతి. మిగతా పండుగలు అంతంతే చేసుకునేవారు. పండుగ వస్తే చాలు ప్రతి ఇంటా ఆడ బిడ్డల అల్లరి ఉండేది. వారం పది రోజులు ఇంట్లో చుట్టాల సందడి సంతరించుకునేది. ప్రస్తుతం పండుగల వైభవమే మారిపోయింది. ప్రతి ఇంటా ప్రతి రోజు పండుగ వాతావరణం నెలకొంటుంది. ఐతారం అయితే ఊరంతా ముక్క చుక్క వాసనలే. పెద్దల నుంచి పిల్లల వరకు ఎంజాయ్ చేసేందుకు వెనుకాడటం లేదు.

బలపడుతున్న ఆర్థిక బంధాలు



బంధాలకు పేద ధనిక తేడా లేదు. కొంతకాలంగా చుట్టరికంలో పేద ధనిక తేడా విపరీతంగా కనిపిస్తోంది. పాశ్చాత్య సంస్కృతి ప్రభావమో లేక ధన బలమోగానీ బంధాలు ఆర్థిక వ్యవస్థతో కూడుకుంటున్నాయి. భూములకు ధరలు పెరగడంతో రక్త సంబంధాలు కనుమరుగై ఆర్థిక బంధాలు బలపడుతున్నాయి. మంచి, మాట , చిన్న పెద్ద అంటూ మర్యాదలు లేకుండా పోతున్నాయి. ఆర్థికంగా ఉంటే చాలు బంధాలు కలుపుకోవడానికి పోటీ పడుతున్నారు. రక్తం పంచుకుని పుట్టినవారు ఆర్థిక ఇబ్బందులతో విడిపోతున్న విష సంస్కృతి నేడు కొనసాగుతోంది.

పెళ్లిరోజు.. పుట్టిన రోజులే..

నేడు పెద్ద పండుగలు పెళ్లి రోజులు, పుట్టిన రోజులే. దూరం బంధువులైనా సరే ధనం ఉంటే చుట్టరికం కలిపి పెళ్లి రోజులు, పుట్టిన రోజులు ఘనంగా చేసుకుంటున్నారు. పల్లెల్లో పిల్లలు, పెద్దలు అంత ఈ రెండింటినే ఎక్కువగా పండుగ వాతావరణం మించి చేసుకుంటున్నారు. మద్యంతోపాటు మాంసం వంటలు చేసి పెళ్లి తరహాలో దావత్ చేసేందుకు వెనుకడుగు వేయడం లేదు. రాజకీయ నాయకులు వీటిని ఆసరాగా చేసుకుని పోటీ పడి కేక్ కట్ చేస్తూ, శాలువాలు కప్పడం ప్రస్తుతం ఫ్యాషన్‌గా మారింది.



దమ్మున్న నాయకుడు కేసీఆర్

మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-సంగారెడ్డి, జహీరాబాద్

'దమ్మున్న నాయకుడు కేసీఆర్. ఆయన ఉన్నంత వరకు మనకు ఇబ్బంది లేదు. త్యాగాల పునాదుల మీద నిర్మించిన పార్టీ బీఆర్ఎస్. మన మీద కేసులు పెట్టినా అభివృద్ధిపై దృష్టి పెడదాం. సంగారెడ్డి ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ విజయం కార్యకర్తలకు అంకితం. సంగారెడ్డి గడ్డపై గులాబీ జెండా ఎగరేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని జే ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో, జహీరాబాద్‌లోని పీవీఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభలో మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ టికెట్ ఆశించిన పట్నం మాణిక్యం తాను టికెట్ ఆశించినా బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేశారన్నారు. భవిష్యత్తులో సర్పంచ్, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ ఎన్నికల్లో అండగా ఉంటామన్నారు. నారాయణఖేడ్, అందోల్, మెదక్‌లలో గెలిచి ఓడిపోయామన్నారు. మన ప్రభుత్వం రాలేదని బాధపడొద్దన్నారు. 2001 నుంచి 2014 వరకు ఎన్నో జయ అపజయాలను చవిచూశామన్నారు. తెలంగాణ కోసం ఎన్నో బలిదానాలు , త్యాగాలను చేసిన పార్టీ, కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని రాష్టం సాధించిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. అధికారపక్షమైనా ప్రతిపక్షమైనా మన పార్టీ ప్రజల పక్షమే అని అన్నారు. 60 సంవత్సరాలుగా ఎవరూ చేయని అభివృద్ధిని చేసిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఈసారి కాంగ్రెస్ వాళ్లకు అవకాశం ఇచ్చారని, వాళ్ల మనకన్నా బాగా చేయాలని కోరుకుందామని అన్నారు. కేవలం 2 శాతం ఓట్లతో మనం ఓడిపోయామన్నారు. ప్రజల గొంతుకగా మారి ప్రతిపక్ష హెూదాలో కొనసాగుదామని అన్నారు. ఎవరూ బాధపడొద్దని, ఎప్పుడు ఫోన్ చేసినా ఒక గంటలో మీ వద్ద ఉంటానని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎక్కడ ఏ ఇబ్బంది ఉన్నా 7గురు ఎమ్మెల్యేలు కలిసి కట్టుగా పనిచేసి పరిష్కరిస్తామని అన్నారు. దమ్మున్న నాయకుడు కేసీఆర్ ఉండగా మనకు ఇబ్బంది లేదన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ తన తుది శ్వాస వరకు ప్రజాసేవకే అంకితమన్నారు. తన విజయానికి కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి గడ్డపై గులాబీ జెండా గెలుపు హరీశ్‌రావుకు అంకితమన్నారు. రాష్ట్రంలో అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కాపాడుకుంటానని అన్నారు. కారు గుర్తుకు ఓటు వసి గెలిపించిన సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



జహీరాబాద్ కార్యకర్తల గురించి ఎంత చెప్పినా...

జహీరాబాద్ కార్యకర్తల గురించి ఎంత చెప్పినా తక్కవే అని, కే.మాణిక్‌రావును పెద్ద మెజారిటీతో గెలిపించుకున్న కార్యకర్తలకు మాజీ మంత్రి హరీశ్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా ఎదుర్కొంటామన్నారు.

దుష్ప్రచారం కూడా కొంత పైచేయి సాధించిందన్నారు. కొత్త ప్రభుత్వానికి కొంత టైం ఇద్దామని, ఒక సంవత్సరంలో హామీలు పూర్తి చేయకపోతే పోరాటమేనని అన్నారు. మన నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీసేందుకు కొందరు ప్రయత్నిస్తుంటారని, మనం ధైర్యం కోల్పోవద్దని అన్నారు. జహీరాబాద్‌లో ముస్లింలు, గిరిజనులు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపినందున భారీ మెజార్టీ సాధించుకోగలిగామని అన్నారు. కొత్తవాడైన టీఎస్ఐడీసీ చైర్మన్‌కు పట్టణ బాధ్యత అప్పగిస్తే చాకచక్యంగా వ్యవహరించి పట్టణంలో తొమ్మిది వేల మెజారిటీ సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. న్యాల్‌కల్ మండల ఇన్చార్జి శివకుమార్ జన సంఘం మండల ఇన్చార్జి ఉమాకాంత్ పాటిల్, జహీరాబాద్ మండల ఇన్చార్జి గుండప్ప యాదవ్, మొగడంపల్లి మండలా ఇన్చార్జి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, నాయకులు మోహన్ రెడ్డి కిషన్ పవర్ శంకర్ రాథోడ్లు ఎంతో కృషి చేయడంతోనే మెజారిటీ సాధించగలిగిమన్నారు. సంగారెడ్డిలో జెడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవి ప్రసాద్, మామిళ్ళ రాజేందర్, పట్నం మాణిక్యం, నరహరి రెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, ఆత్మకూరు నాగేష్, డాక్టర్ శ్రీహరి, హకీమ్, ముఖిమ్, కొండల్ రెడ్డి, నర్సింలు, వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్, చక్రపాణి, అశ్విన్, జలంధర్, శ్రావణ్ రెడ్డి, జహీరాబాద్‌లో ఎమ్మెల్యే మాణిక్యరావు. మాజీ డిఎస్ఐడిసి చైర్మన మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై నరోత్తం, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజు శ్రీ రెడ్డి, నాయకులు పెంటా రెడ్డి ,షేక్ ఫరీద, స్వప్న భాస్కర్ ,శ్రీకాంత్ రెడ్డి ,నామ రవికిరణ్, తట్టు నారాయణ, అల్లాడి నర్సింలు, మహంకాల్ సుభాష్, మహ్మద్ కలీం, శ్రీనివాస్ రెడ్డి, పాండురంగారెడ్డి ఉమాకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రవాణారంగ కార్మికులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి
- శివంపేటలో ఆటో డ్రైవర్ల భారీ ధర్నా, రాస్తారోకో

నవ తెలంగాణ నర్సాపూర్

రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రమైన శివంపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు తూప్రాన్, నర్సాపూర్ ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయానికి నష్టం కలుగుతోందన్నారు. రెండు రోజులుగా ఆటో డ్రైవర్లకు గిరాకీ లేక ఆదాయం తగ్గి ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాలలో వంద శాతం ఇంధన చార్జీలు, రవాణా టాక్సీలు పెంచిందే తప్ప ఒకసారి కూడా ఆటో మీటర్లు చార్జీలు పెంచకుండా ఆటో డ్రైవర్ల బతుకులను ఆగం చేసిందన్నారు. రవాణా రంగ కార్మికుల సమస్యలను విస్మరించినందుకే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆటో డ్రైవర్లు ఓడించారన్నారు. మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని సీఐటీయూ స్వాగతిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.12 వేలు అందజేయాలన్నారు. ప్రమాదంలో మరణించిన ఆటో డ్రైవర్‌కు రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు. చదువుతో నిమిత్తం లేకుండా డ్రైవింగ్ లైసెన్సు ఇవ్వాలన్నారు. ఆటో కొనుగోలుకు గ్యారెంటీ లేని రుణాలను ప్రభుత్వమే బాధ్యత తీసుకొని లోన్స్ ఇవ్వాలన్నారు. రోడ్ టాక్స్, ఫిట్నెస్ చార్జీలను ప్రభుత్వమే భరించాలన్నారు. ఆటో అడ్డాల వద్ద ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలన్నారు. ఆర్టీవోలు, పోలీసుల వేధింపులను ఆపాలన్నారు. ప్రభుత్వ పథకాలను ఆటో డ్రైవర్లకు అందించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి అంజనేయులు గౌడ్, యూనియన్ నాయలు రమేష్, అనిల్, నగేష్, మహేందర్‌గౌడ్, నరేష్, శేఖర్, మహేష్, పాండు, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT AT LB NAGAR
O.S. No. 495 OF 2022

BETWEEN:
J.Nagaiah (died per Lr) ....Plaintiffs
AND
Smt. K.Yadamma & others ......Defendants

NOTICE

To
Sudhakar S/o Chandaraiah, Aged about 40 years, Occ: Labour, R/o Chevella village & Mandal, Ranga Reddy District. ..(Defendant No.7)
J. Yellaiah @ Tupaki Yellaiah S/o Buchaiah, Aged about 75 years, Oce: Agriculture, R/o H.No. Kolluru (v) Patancheru (m) Medak District. ...(Defendant No.10)
Vikram Kumar S/o.Dr. Uma Bala krishna, Aged 42 years, Occ: Business, R/o Aditiya Enclave, Evrst Block-C, Plot No. 207, Ameerpet, Hyderabad - 500038 ...(Defendant No.14)
V. Narashima S/o Gandaiah, Aged 41 years, Oce: Agriculture, R/o Kismatpur, Rajandernagar (M), R.R. District. ..(Defendant No.17)
K. Narashima S/o Rama Swami, Aged 60 years, Occ: Labour, R/o Afsigud, Seat No.8, Gandigirijana Colony, Hyderabad. ...(Defendant No.18)
Prahalad Ram Agarwal S/o Harid war lal Agarwal, Aged 56 years, Occ: Business, R/o H.No. 9-1-364/C/6, Bhapughat, Langerhuose, Hyderabad ....(Defendant No.19)
K. Pochaiah S/o Hanmaiah, Aged 48 years, Occ: Business, R/o Kathireddypally (v), Moinabad (M). ...(Defendant No.21)

Whereas the above named Plaintiffs have filed the above suit in OS.No.495/2022 for Partition and Separate Possession in respect of Suit Schedule A to C Properties i.e. **Schedule- A:** All that agriculture land bearing Sy.No.82/E admeasuring Acre 6.00gts Situated at Yathbarpally (V) Moinabad (M), Ranga Reddy District. **Schedule-B:** All the agriculture land bearing Sy.No.85/EE admeasuring Acre 5.37gts situated at Yathbarpally (V) Moinabad (M), Ranga Reddy District. **Schedule - C :** All the agriculture land bearing Sy.No.94/E admeasuring Acre 6.17gts situated at Yathbarpally (V) Moinabad (M), Ranga Reddy District, against you and other Defendants.

Take notice that the above suit OS.No.495 of 2012 is posted on **22-12-2023** at 10.30 A.M for your appearance and Written Statement if any. You are here by directed to appear in person or through pleader on the above said date. Failing which the matter will be decided basing on the records available.

//BY ORDER OF THE COURT//
P. SAMPURNA ANAND
RAJESH KSHIR SAGAR
ADVOCATES
Flat No.209, Sylvan Shelter Apartments
Mythri Nagar, Gaddiyanaram, Dilsukhnagar

PUBLIC NOTICE

The General public are hereby informed that **Smt. Golla Swaroopa W/o Sailu,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing her title deeds vide Registered Sale Deed Doct. No.3670 of 2020, dated **21-08-2020,** by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) days** from today, failing which the loan amount will be sanctioned to **Smt. Golla Swaroopa W/o Sailu,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the open land in bearing Grampanchayat H No:1-10, admeasuring 125.0 Sq. Yds, Situated at Islampur Village, Toopran Mandal and S.R.O, Medak District, Telangana State, and Bounded as follows: **NORTH:** Grampanchayat Road,**SOUTH:**Open Place of Kurma Bujji, **EAST**: House of Myakala Pochavva,**WES:**Veterinary Hospital

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Dasari Rajulu S/o Rajaiah,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch for depositing her title deeds vide Registered Gift Deed Doct. No. 4617/2023 dated **14-11-2023**, by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) days** from today, failing which the loan amount will be sanctioned to **Sri. Dasari Rajulu S/o Rajaiah,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the open place of G.P House No. 4-65, admeasuring an area of 232.0Sq.Yds equivalent to 197.97Sq.Mtrs, situated at Venkata rathnapur Village, Toopran Mandal, Medak District, Telangana State and Bounded as follows:
NORTH : C.C Road
SOUTH : Open place of G. Kishan
EAST : G.P. C.C Road
WEST : Open place of G. Yellavva

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

PUBLIC NOTICE

The General public are hereby informed that **Sri. Chinthala Anjaneyulu S/o Agaiah,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Sale Deed Doct. No. 2116 of 2023, dated **21-02-2023**, by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) days** from today, failing which the loan amount will be sanctioned to **Sri. Chinthala Anjaneyulu S/o Agaiah,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the open land in Survey No:461/E, admeasuring 122.8 Sq. Yds or equivalent to 102.67 Sq. Mtrs, Situated at Kothur Village and Grampanchayat, Mulugu Mandal, Siddipet District, Telangana State, and Bounded as follows: **NORTH :** Open Place of Chinthala Ramulu **SOUTH :** Open Place of K.Yadagiri **EAST:** Road, **WEST**:Open Place of Vendor

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

PUBLIC NOTICE

The General public are hereby informed that **Smt. Kundavarapu Swapna W/o K. Srinu,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing her title deeds vide Registered Sale Deed Doct. No. 8030 of 2016, dated **21-10-2016,** by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) days** from today, failing which the loan amount will be sanctioned to **Smt. Kundavarapu Swapna W/o K. Srinu,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the open Plot H.No.14-77, in Sy.No. 369, admeasuring an area of 170Sq. Yds, situated at Gajwel Village, Gajwel Mandal, Siddipet District, Telangana State and Bounded as follows:
NORTH: Plot of Nawaz Shareef
SOUTH: H.No.14-77 of Mohd. Abdul Sattar & Moha. Abdul GaffarAli, **EAST :** Plot of Mohd. Nazeer , **WEST:** 18 Feet Road

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

విద్యార్థులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

సంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రమైన జిన్నారంలో బీజేపీ శ్రేణులు స్థానిక అంగన్వాడీ విద్యార్థులకు, ఆసుపత్రిలోని రోగులకు మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డిని శాలువాలతో సన్మానించి కేక్‌కట్ చేయించి పలువురు నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు పుడూరి సుధాకర్ , పల్నాటి శ్రీనివాస్, దోమడుగు రమేష్, వెంకటేష్ యాదవ్, మహేష్ యాదవ్, సంతోష్ యాదవ్ ,శ్రీశైలం యాదవ్, సాయి, ఈరిగాని రాజు లడ్డు ఏర్పుల వీరేష్, కాడాని దుర్గేష్ ,ఏర్పులయాదగిరి డప్పు బిక్షపతి, అంజి, కాషా అంజి, శ్రీరంగవరం బాలు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్.. సీఈఐఆర్ ద్వారా గుర్తింపు



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుసారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంజుల అనే మహిళ తన మొబైల్ ఫోన్‌ను ఇటీవల పోగొట్టుకున్నది. అయితే ఆన్‌లైన్ ద్వారా మీ-సేవలో ఫోన్ గురించి ఆమె దరఖాస్తు చేసుకున్నది. దాంతో సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ (సిఈఐఆర్) ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు గుర్తించారు. ఈ మేరకు బాధితురాలికి స్థానిక ఎస్సై సురేష్ మొబైల్ ఫోన్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఫోన్లు పోగొట్టుకున్న వారు తమ దృష్టికి తీసుకు వస్తే సీఈఐఆర్ ద్వారా మొబైల్‌ను గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. ఫోన్ దొరికేందుకు కృషి చేసిన ఎస్ఐ సురేష్‌కి, పోలీస్ సిబ్బంది హనీఫ్‌కు బాధితురాలు మంజుల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గీతమ్‌లో నేడు విద్యా నాయకత్వ సమ్మేళనం

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో నేడు(బుధవారం) 'భారతీయ విద్యా నాయకత్వ సమ్మేళనం'ను నిర్వహించనున్నారు. ఈ ఒకరోజు సమావేశంలో దేశ నలు మూలల నుంచి సీబీఎస్ఈ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు దాదాపు 200 మంది పాల్గొననున్నారు. ఉన్నత విద్యలో లిబరల్ ఆర్ట్స్, స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్)ని ఏకీకృతం చేసే చర్చలలో పాల్గొనడానికి, వినూత్న విధానాలను రూపొందించడానికి ఈ సమావేశం ఒక వేదికగా ఉపయోగపడనుంది. పరస్పరం సహకరించుకో వడానికి, ఆలోచనలను సులభతరం చేయడానికి, మెరుగైన విద్యా పద్ధతుల అభివృద్ధిని ప్రోత్స హించడానికి గాను దీనిని సంకల్పించారు.ఉన్నత విద్యా రంగంలో పరిశోధన, ఆవిష్క రణలను ప్రోత్సహించడం, నూతన ఆవిష్కరణలకు ఉదార విద్య, స్టెమ్ కోర్సులు ఎలా దోహదపడతాయి అనే అంశంపై ప్రముఖులు చర్చించనున్నారు. విద్యా సంస్థల ఉన్నతాధికారు లకు విలువైన అంతర్దృష్టులను అందించడానికి, ఉత్తమ అభ్యా సాలను పంచుకోవడానికి, భారతదేశంలో విద్యా భవిష్యత్తును రూపొందించడంలో కొనసాగుతున్న కృషికి తమవంతు సహకారం అందించ డానికి ఈ సదస్సు ఉపకరించనున్నది. విద్యా నాణ్యత, ప్రభావాన్ని పెంపొందించే సమిష్టి కృషికి ఈ సమావేశం దోహదపడగలదని నిర్వాహకులు ఆశాభావం వెలి బుచ్చారు. ఆసక్తి గల వివిధ సీబీఎస్ఈ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రిన్సి పాళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నారు.ఇతర వివరాల కోసం డాక్టర్ కె. శివకుమార్ 95424242 56/66ను సంప్రదించాలన్నారు.

కామ్రేడ్ సునీత మరణం బాధాకరం



నవతెలంగాణ-సదాశివపేట

సీపీఐ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యురాలు సునీత మృతి పట్ల పార్టీ సంగారెడ్డి జిల్లా సమితి మంగళవారం ఘన నివాళి అర్పించింది. కామ్రేడ్ సునీత మరణం సీపీఐకి, ఏఐ టీయూసీ సంఘానికి తీరనిలోటు అని పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ అన్నారు. సునీత మృతి పట్ల పార్టీ జాతీ య కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు సంతాపం తెలిపారు. జాతీయ నాయకులు జిల్లా ఇన్చార్జి నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ సదాశివపేటలోని సునీత ఇంటికి వచ్చి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. నివాళులర్పించిన వారిలో తాజుద్దీన్, రెహమాన్, మహబూబ్ ఖాన్,ఎండి రూబినా బేగం, ఆనంద్, అశోక్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శంక రప్ప, ఎండి అజార్, వినోద తదితరులు ఉన్నారు.



ఖాజిపల్లి అక్రమ నిర్మాణాల కూల్చివేత

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-జిన్నారం

మండల పారిశ్రామిక ప్రాంతమైన కాజీపల్లిలోని 181 సర్వే నెంబర్ భూముల్లో కొందరు కబ్జా రాయుళ్లు అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను మంగళవారం కూల్చివేసినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా జిన్నారం తహసీల్దార్ రవికుమార్ ఆదేశాలతో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, సర్వే రామభద్రం బృందం ఈ మేరకు చర్యలు చేపట్టారు. కాగా ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు, కబ్జాలు యదేచ్ఛగా జరుగుతున్నాయంటూ మాదారం ఎంపీటీసీ ఆకుల భార్గవ్, స్థానిక నాయకులు ఇటీవలే అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ఇదిలా ఉండగా కాజీపల్లిలో గల ఓ 20 ఎకరాల ప్రభుత్వ భూమి పై కొందరు కన్నేసారని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యతను మరింత పటిష్టవంతంగా నిర్వహించాలని స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ఇటీవల సదరు భూముల్లో హద్దులు వ్యవహారాన్ని సరి చేసేందుకు జెసిబిలతో పనులు చేపట్టారని రెవెన్యూ బృందం దృష్టికి పలువురు స్థానికులు తీసుకువచ్చారు. దాంతో మంగళవారం సదరు ప్రాంతాన్ని స్థానిక ఎంపీటీసీ భార్గవ్, ఇతరుల ఇతర నాయకుల సమక్షంలో రెవెన్యూ అధికారులు పరిశీలించారు. అవి ప్రభుత్వ భూములనీ.. అక్కడ మరోసారి హద్దులను చేపడితే కఠిన చర్యలు తప్పవంటూ ఆర్ఐ హెచ్చరించారు.



రాష్ట్ర స్థాయి క్రీడలకు జిన్నారం విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-జిన్నారం

అండర్-19 స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడలకు మండల కేంద్రమైన జిన్నారం గిరిజన గురుకుల పాఠశాల కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేటలో జరిగిన క్రీడల్లో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎల్.వెంకటేష్, జె .లక్ష్మణ్, రాహుల్, జె. చందన్, డి. అంజి, కె విజయ్ కుమార్‌లు ఎంపికయ్యారన్నారు. దాంతో సదరు విద్యార్థులను ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి బృందం గాయత్రి, నరహరి, పాఠశాల కళాశాల అధ్యాపక విద్యార్థి బృందం అభినందించారు.



గతం లాగే సంతను నిర్వహించండి

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గతంలో మాదిరిగానే మార్కెట్(సంతను) మెయిన్ రోడ్‌లోనే నిర్వహించాలని స్థానిక నాయకులు కోరబోయిన నరేష్, యనగండ్ల నరేందర్ బృందం సర్పంచ్ అంతిరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ లక్ష్మీకాంత్ రెడ్డిలకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో నిర్వహించిన ప్రాంతంలోనే మార్కెట్‌ను నిర్వహిస్తే.. స్థానిక వ్యాపారస్తులకు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి అనుకూలంగా ఉంటుందని.. వ్యాపారాలు బాగా జరిగే అవకాశం ఉందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరబోయిన నరేష్యనగండ్ల నరేందర్ మేదరి శంకరయ్య, పల్నాటి బాస్కర్, విష్ణు మూర్తి, తోట సంజీవ,వడ్లనరేష్ ,కృష్ణ బాల్ రెడ్డి, ప్రశాంత్ ,నర్సింలు, వినోద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండితే..

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న వారందరిని ఓటరు జాబితాలో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధి కారులకు సూచించారు. ఆ మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ బూత్ వారీగా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహి ంచాలన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాల యం నుండి ఆర్డీవోలు, తహసిల్దార్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా వచ్చే జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న యువతీ, యువ కులందరు ఓటర్లుగా నమోదయ్యేలా కృషి చేయాలని అధికా రులకు సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిష్క రించాల న్నారు. ఫారం 6, 7, 8 పెండింగ్ దరఖాస్తులను త్వరితగ తిన పరిష్కరించాలని సూచించారు. జనవరి 6వ తేదీన డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయాల్సి ఉంటు ందని, ఆ తరువాత ఓటరు జాబితాకు సంబ ంధించి ఆక్షేపణలు, క్లెయిమ్స్ ను జనవరి 22 వ తేదీ వరకు స్వీకరించి, 2024 ఫిబ్రవరి 2వ తేదీ వరకు పరిశీలన పూర్తి పరిష్కరిం చాలని సూచించారు. ఫిబ్రవరి 08 న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుం దని తెలిపారు. ఎస్ఎస్ఆర్- 2024లో భాగంగా ఓటర్ల జాబితా సవరింపులో ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులు తొలగింపులపై పక్కా ప్రణాళి కతో చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావివ్వం ాదన్నారు. ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరిం చుకోవాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిర్దేశించిన గడువులోగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరు పట్టణంలో రూ.300 కోట్లతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి సంబంధిత శాఖ అధికారులను, కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. గత జూన్ నెలలో అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, నాటినుండి నేటి వరకు శరవేగంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. నిర్దేశించిన గడు వులోగా పనులను పూర్తి చేసి ఆస్పత్రిని అందుబా టులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ఆసియా లోని అతి పెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని కార్మికులకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆస్పత్రి నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మహాపడిపూజ ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

అనంతరావు గురుస్వామి ఆధ్వర్యంలో రేపు(గురువా రం) మాన్య శ్రీ అరుణ్ గురుస్వామి నిర్వహించే 30వ మహాపడిపూజలో పాల్గొనాలని మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి మహాపడిపూజ ఆహ్వాన పత్రికను అందజేశారు. మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, అనంత గురు స్వామి, శివ తదితరులు మంగళవారం ఆమె నివాసంలో కలిసి మహాపడిపూజకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అలాగే పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు భూపాల్‌రెడ్డి, శంభీపూర్ రాజులు మహా పడిపూజ హాజరుకా నున్నట్లు, గ్రామ పెద ్దలు, అయ్యప్ప భక్తులు హాజరై అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని గురుస్వామి అనంత రావు తెలిపారు. అందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మహిళల కోసం హెల్ప్‌కార్డు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీకి చెందిన 'మాఅంబి మహిళా సేవా సమితి' ఆధ్వర్యంలో మహిళలకు అన్ని వేళలా సహాయ సహకారాలను అందించేందుకు హెల్ప్‌కార్డును అందించడం జరుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం బొల్లారంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హెల్ప్ కార్డులో డయల్ 100 నంబర్‌తో పాటు మా అంబి మహిళా సేవా సమితి అధ్యక్షురాలి నంబర్లు కూడా జత చేశారన్నారు. ఆపద సమయంలో డయల్ 100 బిజీగా ఉంటే.. వెంటనే మహిళా సేవా సమితి సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించొచ్చు అన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. మహిళలకు భరోసా కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సంఘం అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటా మని తెలి పారు. ఈ సందర్భంగా కౌన్సిలర్‌ను, పోలీస్ అధికారులను, మున్సిపల్ నాయకులను మహిళ సేవా సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు వి. యాదిరెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డి, రాజ్‌గోపాల్, దిననాథ్, ప్రత్యూ ష-ప్రవీణ్ రెడ్డి, రవితేజ, సతీష్, దిగంబర్, ఆజా మ్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు దుర్గావతి దేవి, పరం శీల, గీతదేవి,ఆశ,సుమిత్ర,శివమని తదితరులు పాల్గొన్నారు.

వనదుర్గ మాతకు అభిషేక పూజలు



నవతెలంగాణ-జిన్నారం

అమావాస్య సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన జిన్నారంలో గల వనదుర్గ దేవాలయంలో దురా మాతకు అభిషేకాలు అభిషేక పూజా కార్యక్రమాలను మంగళవారం అయ్యప్ప స్వాముల బృందం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాముల బృందం సత్యనారాయణ, ఆనంద్, నవీన్ రెడ్డి, శ్రీధర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, బండి మహేందర్, కోదండ రామాలయం పూజారి లక్ష్మణ్ గ్రామస్తులు పాల్గొని అమ్మవారికి అభిషేకాలు చేశారు.

ఘనంగా నగేష్ జన్మదిన వేడుకలు

తన రాజకీయ గురువు హరీశ్‌రావును కలిసి ఆశీర్వచనం తీసుకున్న నగేష్..





నవతెలంగాణ-రామచంద్రాపురం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ రాష్ట్ర షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ అధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ నగేష్ పుట్టినరోజు వేడుకలను రామ చంద్రాపురం పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా నగేష్ తన రాజకీయ గురువు అయిన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును ఆయన నివా సంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వ చనాలు తీసుకున్నా రు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లా డుతూ.. రావ చంద్రా పురం ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆ ప్రాంత అభి వృద్ధికి కృషి చేయాలని నగేష్‌ని అభినందిం చారు. రామ చంద్రాపురం పట్టణంలో పీఎం ఫౌండే షన్ ఆధ్వర్యంలో వేడ ుకలు ఘనంగా నిర్వహిం చారు. బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, పీఎం ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నగేష్ కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్లు చుట్టుపక్క ప్రాంతాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి




నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి ప్రకటించారని.. కాబట్టి వెంటనే రుణమాఫీ చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుబంధు రాకపోవ డంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాగా తాము అధికారంలోకి వస్తే రూ.15000 రైతుబంధు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు కేవలం రూ.10,000 మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడానికి నిర్ణయించిందన్నారు. వారు హామీ ఇచ్చిన విధంగా రూ.15 వేలు రైతుబంధుగా ఇవ్వాల న్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించం డంతో వేలాదిమంది ఆటో కార్మికులు జీవనోపాధి కోల్పోయి ారని.. వారికి ఏడాదికి రూ.12,000వేల సాయం అంద జేయాలన్నారు. మహిళలకు నెలకు రూ.2500 నగదు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రూబీన నజీబ్ తదితరులు పాల్గొన్నారు.

కేతకిలో భక్తుల సందడి

ప్రత్యేక పూజాలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు





నవతెలంగాణ-ఝరాసంగం

అతి పురాతన శైవ క్షేత్రాల్లో ఒకటైన శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు బారులు తీరారు. కార్తీక మాసం ముగింపు సందర్భంగా ఉద యం నుంచే తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లిం చుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. ముందుగా అమృత గుండంలో స్నానాలు ఆచరించి గర్భగుడిలోని స్వామి వారికి పూజలు చేసి మొక్కు లు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో అధికారులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని కుప్పానగర్ శివారులో గల గుబ్బడి సంగమేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రత్యేక పూజా కార్యక్రమ ంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్య క్షులు వెంకటేశం, నాయకులు పెంటారెడ్డి, పండరి నాథ్, నరే ష్, లక్ష్మయ్య, నర్సింలు, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ కోసం న్యాయవాదులతో సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్‌రావు అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జే.హను మంతరావు ఆధ్వర్యంలో జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులతో ఈనెల 30న జరిగే జాతీయ లోక్ అదాలత్ కోసం మంగళ వారం సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే. ప్రభాకర్‌రావు హాజరై మాట్లాడారు. 30న నిర్వహించే జాతీయ లోక్ అదాల త్‌లో సివిల్ మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, రాజీ పడే అన్ని కేసులను త్వరితంగా పరి ష్కారం అయ్యే విధంగా క్రిమినల్ కాంపౌండ్ కేసులను ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూడా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలి

కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

ఇంటర్ ఫలితాల్లో మెదక్ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఇంటర్ కళాశాల ప్రిన్సిపాళ్ళతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత కోసం, సబ్జెక్ట్ వారీగా, అర్హులైన, అనుభవం గల సబ్జెక్ట్ నిపుణులతో మెటీరియల్‌ను తయారు చేసి విద్యార్థులకు అందజేయాలన్నారు. విద్యార్థులు వారి సామర్థ్యాన్ని బట్టి ఎబిసిడి గ్రూప్‌లుగా విభజించాలన్నారు. కళాశాలల్లో తల్లితండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, డ్రాప్‌ఔట్ శాతం తగ్గించాలని కళాశాల ప్రిన్సిపాల్‌లకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ, ప్రిన్సిపల్స్ శశిధర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీదేవి, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి



నవ తెలంగాణ-పాపన్నపేట

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు పాపన్నపేట ఏఎస్ఐ గాలయ్య వెల్లడించారు. ఏఎస్ఐ గాలయ్య కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన గౌరీ గారి అనంతరాములు గౌడ్ (62) మంగళవారం ఉదయం రోజువారి పనుల్లో భాగంగా పొలం వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో అతని కుమారుడైన సతీష్ గౌడ్ తండ్రికి ఫోన్ చేయగా ఫోన్ పని చేయలేదు, చేసేదిలేక అదే గ్రామానికి చెందిన తిరుపతి అనే వ్యక్తిని పొలం వద్దకు పంపగా, తిరుపతి , సతీష్ గౌడ్‌కు ఫోన్ చేసి మీ తండ్రి మీ పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి కింద పడిపోయాడని సమాచారం అందించాడు. దీంతో సతీష్ గౌడ్ అక్కడికి వెళ్లి చూసేసరికి అతడి తండ్రి విద్యుత్ ఘాతంతో మృతి చెంది ఉన్నాడు, మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై గాలయ్య వివరించారు.

పాడి రైతుల మూగ వేదన

- మూడు నెలలుగా చెల్లించని పాల బిల్లు
- మూడున్నరేళ్లుగా విడుదల కాని ప్రోత్సాహక డబ్బులు
- జిల్లాలో రూ. 2 కోట్ల బకాయిలు
- మెదక్ విజయ డైరీ చుట్టూ రైతుల ప్రదిక్షణలు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-మెదక్

వ్యవసాయ అనుబంధంగా జీవనోపాధి పొందుతున్న పాడి రైతులు మూగ వేదన అనుభవిస్తున్నారు. మూడు నెలలుగా పాల బిల్లులు రాక, మూడున్నరేళ్లుగా ప్రోత్సాహక డబ్బులు విడుదల కాక కుటుంబ పోషణ భారంగా మారడంతో పాటు పాడి పశువులకు దానా పెట్టే పరిస్థితి లేక అవస్థలు పడుతున్నారు. తమకు రావాల్సిన బిల్లులు చెల్లించండి మహాప్రభూ అంటూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అధికారులను వేడుకుంటున్నారు. మెదక్ జిల్లాలో పాలశీతల కేంద్రం (20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన) ఉండగా, 7 బల్క్ మిల్క్ యూనిట్ కేంద్రాలు(బిఎంసి) మెదక్, చెగుంట, రేగోడ్, రామాయంపేట, పాపన్నపేట, కౌడిపల్లి, పెద్దశంకరం పేట, యావపుర్ ప్రాంతాల్లో ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 1,100 మంది పాడి రైతులు నిత్యం 7 వేల లీటర్ల పాలను ప్రభుత్వ అనుసంధానమైన విజయ డెయిరీకి సరఫరా చేస్తుంటారు. గేదె పాలు లీటర్‌కు రూ. 51, ఆవు పాలు లీటర్‌కు రూ. 42 వరకు చెల్లిస్తారు. డైరీకి సరఫరా చేసిన పాల డబ్బులను ప్రతీ 15 రోజులకోసారి రైతులకు చెల్లించాల్సి ఉంటుంది.

జిల్లాలో రూ. 2 కోట్ల బకాయిలు

జిల్లా వ్యాప్తంగా రూ.2 కోట్ల వరకు బకాయిలను చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజులకు ఒక్కసారి చెల్లించాల్సిన పాల సేకరణ డబ్బులను మూడు నెలలుగా సరిగ్గా చెల్లించడం లేదని ఆరోపించారు. అదేవిధంగా పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన పాలకు లీటరుకు రూ. 4ల ప్రోత్సాహక డబ్బులను అదనంగా చెల్లిస్తుంది. అయితే 2019 జనవరి నుంచి 2020 ఏప్రిల్ వరకు రూ. కోటి 61 లక్షల 91 వేల ప్రోత్సాహక నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం 2020 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు మూడున్నరేళ్లుగా ప్రోత్సాహక డబ్బులను చెల్లించలేదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమకు రావాల్సిన బిల్లుల కోసం నిత్యం మెదక్ విజయ డైరీ చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందని చెప్తున్నారు. పాల బిల్లులు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారడంతో పాటు పాడి పశువులకు దాణ పెట్టేందుకు చేతిలో డబ్బులు లేక అవస్థలు పడ్డల్సి వస్తుందన్నారు. నెల రోజులుగా సంబంధిత అధికారికి పలుమార్లు ఫోన్ చేసిన స్పందించడం లేదని, కార్యాలయానికి వచ్చినా అందుబాటులో లేరని ఆరోపించారు. ఇప్పటికైనా తమకు రావాల్సిన పాల బకాయి బిల్లును ఇప్పించాలని కోరారు.

రూ. 70 లక్షల వరకు రావాల్సి ఉంది

శ్రీనివాస్ రెడ్డి, పాడి రైతు, యావపూర్, మెదక్ జిల్లా



మెదక్ జిల్లా యవాపుర్ బల్క్ మిల్క్ సెంటర్ పరిధిలో 200 మంది రైతులు రోజు 2 వేల లీటర్ల పాలను మెదక్ విజయ డైరీకి సరఫరా చేస్తున్నాం. మూడు నెలలుగా బిల్లులు సరిగ్గా రావడం లేదు. ఇప్పటి వరకు రూ. 70 లక్షల వరకు పాల బకాయిలు రైతులకు రావాల్సి ఉంది. సంబంధిత అధికారికి పలుమార్లు ఫోన్ చేసినా స్పందించిన పరిస్థితి లేదు. రెండు సార్లు హెడ్ ఆఫీస్‌కు వెళ్ళాము. పశువులకు దానా పెట్టేందుకు డబ్బులు లేక అవస్థలు పడాల్సి వస్తుంది.

నెల రోజుల బిల్లు మాత్రమే పెండింగ్ ఉంది

శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్, విజయ డైరీ, మెదక్

రైతులకు నవంబర్ 15 వరకు బిల్లు చెల్లించాము. కేవలం నెల రోజుల బకాయి బిల్లు మాత్రమే పెండింగ్‌లో ఉంది. గతంతో పోలిస్తే ఆవు పాలు లీటరు ధర పై రూ. 11, గేదె పాలు రూ. 6 లు పెరిగాయి. పాలు ఎక్కువగా రావడం వలన సేల్ కావడం లేదు. అలాగే రూ.4 ప్రోత్సాహక డబ్బులు 2020 ఏప్రిల్ నుంచి రాలేవు. సుమారుగా రూ. కోటికి పైగా బకాయిలు రైతులకు చెల్లించాల్సి ఉంది. యావాపూర్ బీఎంసి పరిధిలోని రైతుల బిల్లులు గత శనివారం చెల్లించడం జరిగింది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మిగితా బకాయి బిల్లులను చెల్లించే విధంగా కృషి చేస్తాను.

కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులుగా విశ్వవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

కాంగ్రెస్ సేవాదళ్ మెదక్ జిల్లా అధ్యక్షులుగా చేగుంట పట్టణానికి చెందిన డి.విష్ణువర్ధన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో నియామక పత్రాన్ని డి.విష్ణువర్ధన్ రెడ్డికి అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తన పదవికి సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనంపల్లి రోహిత్ రావ్, మైనంపల్లి హనుమంతరావు, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పజెప్పినందుకు ఆత్మవిశ్వాసంతో పనిచేసి, ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉండి, తోటి కార్యకర్తలతో పాటు కష్టపడి పని చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో ముందుకు వెళుతుందని, మంచి ఫలితాలు సాధించి, ప్రజల మన్ననలు పొందుతామన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని సంగాయిపేట గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి బాలమణి (68) అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సంగాయిపేట గ్రామానికి చేరుకొని మృతురాలి కుటుంబీకులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేఘాల సంతోష్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, మాజీ సిడిసి చైర్మన్ నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ అశోక్, డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు రమేష్, బీఆర్‌యస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు సంతోష్ రావు, జిల్లా నాయకులు రవితేజ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీకి ఎలాంటి కాలపరిమితి లేదు

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మెదక్

జిల్లా గ్యాస్ వినియోగదారులకు ఈకేవైసీకి ఎలాంటి కాలపరిమితి లేదని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈకేవైసి సర్వసాధారణ పక్రియ అని, ఈ పక్రియ ఏ ఇతర ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధం లేదని, ప్రభుత్వం ఏ కార్యక్రమం మొదలుపెట్టదలుచుకున్న ఆయా వినియోగ దారులకు, ఆధార్‌తో లింక్ ఉంటే సరిపోతుందన్నారు. జిల్లాలో గ్యాస్ వినియోగదారులకు 98 శాతం ఆధార్ లింక్ ఉందన్నారు. ఈ విషయంలో పుకార్ల వలన గందరగోళానికి గురికావొద్దని, ఎలాంటి పుకార్లు నమ్మవద్దని సూచించారు.

కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-నర్సాపూర్

హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్‌ను మంగళవారం సాయంత్రం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు పరామర్శించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితులను వారు అడిగి తెలుసుకున్నారు.

కొండల్ రెడ్డిని కలిసిన చిలుముల సుహాసిని రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

తెలంగాణ రాష్ట్ర నాయకురా లు చిలుముల సుహాసిని రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని కొండల్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి ఉండడంతో హైదరాబాద్ , మెదక్ జిల్లాలో కాస్త బీఆర్ఎస్ ఫలితాలపై చర్చించారు. నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, సుధీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కవ్వంపల్లి విజయంతో మొక్కుల చెల్లింపు

101 కొబ్బరికాయలు కొట్టిన రత్నాకర్ రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

ఎమ్మెల్యేగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విజయం సాధించాలని మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కీస రత్నాకర్ రెడ్డి(రమణ రెడ్డి) గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామంలోని మానసా దేవి ఆలయంలో ముడుపు కట్టారు. మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భారీ మేజారిటీతో విజయం సాధించడంతో మంగళవారం ఆలయంలో రత్నాకర్ రెడ్డి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. మొక్కులు చెల్లించిన రత్నాకర్ రెడ్డిని పలువురు లక్ష్మీపూర్ గ్రామస్తులు అభినందిచారు. రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, గుండారం సర్పంచ్ శెట్టి లావణ్య,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య తదితర నాయకులు పాల్గొనారు.



రోడ్డు పనులను పరిశీలించిన ఇంజనీర్





నవ తెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లను తొలగిస్తూ రోడ్డు పనులను మొదలుపెట్టారు. అందులో భాగంగానే పంచాయతీరాజ్ ఇంజనీర్లు కాంట్రాక్టర్లు రోడ్డు పనులను మంగళవారం పరిశీలించారు. గత ప్రభుత్వం రూ. 2.17 కోట్ల నిధులను మంజూరు చేసిందని త్వరలోనే రోడ్డు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఇంజనీర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, ఇంజనీర్ శరత్, సూపర్వైజర్లు రాజా గౌడ్, ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకానికి మంచి స్పందన

కలెక్టర్ రాజర్షి షా





నవతెలంగాణ-మెదక్

మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై మహిళ లోకం నుంచి మంచి స్పందన వచ్చిం దని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై ఆర్టీసీ డీఎం సుధ, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన, మహిళలకు రక్షణ కల్పించబడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మహిళా లోకం నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. విద్యార్థులకు, మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన డిసెంబర్ 9వ తేదీన మెదక్ డీపోలో 9,548 మంది మహిళా ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణించారన్నారు. అలాగే ఆ మరుసటి రోజున 10వ తేదీన 22,566 మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించినట్లు తెలిపారు. 11వ తేదీన 40,698 మంది మహిళ ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. నర్సాపూర్ డిపోలో 9వ తేదీన 3,634 మంది, 10వ తేదీన 9,604 మంది, 11వ తేదీన 13,721 మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు.

బస్ డిపోలోని మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలి

మెదక్ నియోజకవర్గంలోని బస్ డిపోల్లో మరుగుదొడ్లను, బస్ డిపో చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఆరుబయట మూత్ర విసర్జన చేసే వారికి ఫైన్ వేయాలని మెదక్ మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్ ఆదేశించారు. మరుగుదొడ్ల పరిశుభ్రత పాటించడం అవసరమని తెలిపారు. బస్ డిపో చుట్టూ వైపులా ఉన్న హెటల్ యజమానులు వారి హెటల్‌లోకి వచ్చే కస్టమర్లకు హెటల్స్‌లోనే మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. హెటల్ యజమానులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మార్వో శ్రీనివాస్, మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో విద్యను అభ్యసించడానికి మంచి ప్రోత్సాహకాలు

థింగ్ హమ్ టన్ యునివర్సిటీ న్యూ యార్క్ డీన్ ప్రొఫెసర్ నాగరాజు





నవ తెలంగాణ-నర్సాపూర్

విదేశాలలో విద్యను అభ్యసించడానికి కావాల్సిన మంచి ప్రోత్సకాలు లభిస్తాయని బింగ్ హమ్ టన్ యూనివర్సిటీ న్యూయార్క్ డీన్ ప్రొఫెసర్ కిన్ని బోయిన నాగరాజు అన్నారు. మంగళవారం నర్సాపూర్ సమీపంలోని విష్ణు ఫార్మసీ, బీవిఆర్ఐటి కళాశాలను ఆయన సందర్శించారు. అనంతరం బివిఆర్ఐటి కళాశాలలోని ఏటీఎం ల్యాబ్ ను, త్రిడి ప్రింటింగ్, ప్రత్యేకంగా తయారు చేసిన పరికరాల గురించి కళాశాల ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కిన్నెబోయిన నాగరాజు మాట్లాడుతూ విదేశాలలో విద్యార్థులు విద్యను అభ్యసించడానికి కావల్సిన మంచి ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. విదేశాలలో కలిగే ప్రోత్సాహకాలను విధి విధానాలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా అధ్యాపకులకు కూడా ఉన్నత విద్య అభ్యసించడానికి గల అవకాశాలను వివరిస్తూ తన వంతు సహకారం అందిస్తానన్నారు. అంతేగాక బిన్ హమ్ టన్ యూనివర్సిటీలో ఎం ఓ యు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలు వాడలను పరిశీలించిన డీపీఓ





నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని నందిగామ గ్రామపంచాయతీలో మొబైల్ ఇన్స్‌పెక్షన్ యాప్‌లో భాగంగా గౌరవ డివిజనల్ పంచాయతీ అధికారి కె. సతీష్ కుమార్ పలు వాడలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని ప్రతి రోడ్డు, నాలలు శుభ్రంగా ఉంచాలని, ప్రతి రోజు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ జరగాలన్నారు. ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లిన చెత్తను డంపింగ్ యార్డ్‌లో చెత్తను వేరు చేయాలన్నారు. కంపోస్టు ఎరువును పీపీవీ ఎవన్యూ ప్లానిటేషన్‌లోని మొక్కలకు వేయాలని, మొక్కలు చనిపోయిన స్థానంలో కొత్త మొక్కలు నాటించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను అమ్మి వేసి ఆ డబ్బులను గ్రామపంచాయతీ అకౌంట్ కు జమ చేయాలని, క్రిమిటోరియం చుట్టు మొక్కలు నాటించాలన్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం గ్రామపంచాయతీలో జరగాలని ఆదేశించారు. పారిశుధ్య పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రంను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలోని రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, కరోబార్ నాగరాజు తదతరులు ఉన్నారు.

పంటల నమోదు వివరాలు పక్కగా నమోదు చేయాలి

జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

పోతంశెట్టిపల్లి రైతు వేదికలో జిల్లా స్థాయి సమీక్ష



నవతెలంగాణ- కొల్చారం

జిల్లాలో రానున్న రబి సీజన్‌లో సాగు చేసే పంటల వివరాలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు అన్నారు. మంగళవారం పోతంశెట్టిపల్లి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి స్వేతకుమారి ఆధ్వర్యంలో జిల్లాలోని సహాయ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. రబి సీజన్ లో రైతులు వివిధ రకాల పంటలు సాగు చేసే విధానంలో ఉన్నారని, అధికారులు వేరువేరుగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో రైతుబంధు రైతు బీమా అమలుపై అధికారుల క్షేత్రస్థాయిలో దృష్టి సారించాలని కోరారు. అలాగే రైతు భరోసాపై ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పీఎం కిసాన్ డబ్బులు రైతుల ఖాతాల్లో వంద శాతం పడేలా రైతుల ఖాతాలను ఆధార్ లింక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన కుర్ర బోయిన దినేష్ కుటుంబాన్ని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంగళవారం పరామర్శించారు. మండలంలోని జక్కన్నపేట గ్రామానికి చెందిన కుర్రబోయిన భూమయ్య కుమారుడు దినేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినేష్ కుటుంబాన్ని ఆదుకుంటానని, అధైర్య పడొద్దని సూచించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటానని అన్నారు. ఆయన వెంట సర్పంచ్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు, ఉప్పల రాజేష్, చిట్యాల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, పద్మారావు, అక్బర్, నాగిరెడ్డి, లక్ష్మారెడ్డి,, శ్రీకాంత్, సిరిమల్లె శ్రీనివాస్, కిషన్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నర్సింలు మృతి.. సంఘానికి తీరని లోటు



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి గ్రామ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి కొండపాక మండల ఉపాధ్యక్షులు పెరమాండ్ల నర్సింలు అనారోగ్యంతో మంగళవారం రోజున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీఐటీయూ ఉమ్మడి కొండపాక మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సీఐటీయూ ఉమ్మడి మండల కార్యదర్శి అమ్ముల బాల్ నరసయ్య మాట్లాడుతూ సంఘానికి నర్సింలు చేసిన సేవలు మరువలేనివని ఆయన లేని లోటు తీరలేనిదన్నారు. సంఘం నాయకులు ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆత్మ శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మా కొమురయ్య ఉమ్మడి కొండపాక మండల కార్యదర్శి జాలిగామ ప్రభాకర్ కుకునూరు పల్లి మండల కన్వీనర్ రవికుమార్ కుమారు లక్ష్మణ్ బిక్షపతి ఆమూర్తి ఎల్లయ్య నరహరి లక్ష్మి భాగ్యమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య తెలంగాణ కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-నిజాంపేట

ప్రజాస్వామ్య తెలంగాణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని రజాక్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకరాజు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే ప్రజాస్వామ్య తెలంగాణ వచ్చిందన్నారు. గతంలో చూస్తే మంత్రిని గాని ముఖ్యమంత్రిని గాని కలవాలంటే కలవలేని పరిస్థితి ఉండేదని నిరంకుశ పాలన ఉండేదన్నారు. ప్రస్తుతం ప్రజా పరిపాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు పథకాలు అమలు చేయడం జరిగిందని ఇంకా నాలుగు పథకాలు త్వరలోనే అమలు చేయడం జరుగుతుందన్నారు. పల్లెలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని గత పాలకులు పట్టించుకోలేదని ప్రస్తుత ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆధ్వర్యంలో మెదక్ అభివృద్ధి చెందడం ఖాయమన్నారు.

ప్యానల్ లాయర్స్‌కు శిక్షణ శిబిరం



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్‌లో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్స్, ప్యానల్ లాయర్స్‌తో సెన్సిటైజేషన్, ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్స్, ప్యానల్ లాయర్స్‌కు చైల్డ్ రైట్స్, విమెన్ యాక్ట్స్, సీనియర్ సిటిజన్స్ యాక్ట్, లేబర్ యాక్ట్స్, లీగల్ సర్వీసెస్, లీగల్ ఎయిడ్, అగ్రికల్చరల్ చట్టాలు, ఫార్మర్ స్కీమ్స్, వాల్టా చట్టం, కౌలు పద్ధతి, భూ యాజమాన్య హక్కులు, యాసిడ్ అటాక్స్, నాల్స స్కీమ్ ఫర్ ఉమెన్, లీగల్ సర్వీసెస్ టు విక్టిమ్ ఆఫ్ యాసిడ్ అటాక్స్ పై ప్యానల్ లాయర్స్ యొక్క డ్యూటీ ఇతర అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్స్, ప్యానల్ లాయర్స్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల పక్షాన మంగళవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు పచిమట్ల రవీందర్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో మొన్నటి వరకు గ్రామపంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకు నిరాహార దీక్షలు చేసి తమ డిమాండ్లను పరిష్కరించాలని మంత్రిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వీరిని పర్మనెంట్ చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కనీసం పెరుగుతున్న నిత్యావసరాల ధరల ప్రకారం, గతంలో సుప్రీంకోర్టు కార్మికుల విషయమే తీర్పు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం, పట్టణాలలో ప్రతి నెలకు మున్సిపల్ కార్మికులకు రూ.40 వేలు, గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న కార్మికులకు రూ.30 వేలు చెల్లించాల్సిన అవసరం ఉన్నదన్నారు. అదేవిధంగా ప్రమాద బీమా, ఈపీఎఫ్, ఈఎస్ఐ,, వారాంతపు సెలవులు తదితర సౌకర్యాలు కల్పించాలని కార్మిక సంఘ పక్షాన కోరారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
బుధవారం | 13 డిసెంబర్ 2023 | www.navatelangana.com

మూఢనమ్మకాలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బొంపల్లి ఎస్సై భువనేశ్వర్ రావు అన్నారు సోమవారం రాత్రి అక్బర్ పేట భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో సిద్దిపేట కమిషనరేట్ కళాబృందం భూంపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ భువనేశ్వర్ రావు తమ సిబ్బందితో కలిసి కనువిప్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో నమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ ఉపయోగం, ఆన్లైన్ మోసాలు, బాల్య వివాహాలు, విద్య ప్రాముఖ్యత, దొంగతనాల నివారణలో ప్రజలపాత్ర, అపరిచిత వ్యక్తుల ద్వారా మోసపోవడం తదితరాలపై ప్రజలను చైతన్యం చేశారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ బాల మల్లేశం గౌడ్,ఉప సర్పంచ్ పంజ రాజు,పోలీస్ సిబ్బంది సాయి కృష్ణ,మహేష్,నర్సింలు, గ్రామ వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ ఖాన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ జన్మదిన వేడుకలు మంగళవారం గజ్వేల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, స్నేహితులు పట్టణంలో సంబరాలు నిర్వహించారు. భారీ కేకు తీసుకొచ్చి జన్మదిన వేడుకలు నిర్వహించారు. తనకు ఇంద్ర పార్క్ చౌరస్తాలో భారీ కేకును ఏర్పాటు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణాల్లో స్నేహితులు సర్దార్ ఖాన్ ఘనంగా సన్మానించారు. రాష్ట్ర జిల్లా నాయకులతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రస్థాయిలో పదవులు పొందారు. తిరిగి పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం కొచ్చింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి ప్రచారంలో కీలకంగా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో సర్దార్‌కు మంచి గుర్తింపు ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సర్దార్‌కు మంచి పరిచయాలు ఉన్నాయి.

కొత్త సర్కారుపై కోటి ఆశలు

- కలెక్టర్‌గారు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వండి
- ప్రజావాణిలో కలెక్టరకు వినతిపత్రం ఇచ్చిన లబ్ధిదారులు



నవతెలంగాణ-గజ్వేల్

పేదలు కొత్త సర్కారుపై కోటి ఆశలు పెట్టుకున్నారు. దిగిపోయిన ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని కొత్త సర్కారుకు ఓట్లు వేశామని లబ్ధిదారులు చెప్పుకొస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్ల నిర్మాణం కోసం డబ్బులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ పట్టించుకోని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రెండు దశాబ్దాలుగా డబుల్ బెడ్ రూమ్‌ల కోసం ఎదురుచూస్తున్నారు. పట్టాలిచ్చారు... మళ్లీ తీసుకున్నారు... ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించలేదు. అద్దె కట్టలేక పోతున్నాం. అంటూ సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వంలో సంవత్సరాల క్రితం ఇల్లు లేని వారు గజ్వేల్ పట్టణంలో ఉండకూడదని చెప్పి ఇప్పటికి ఒక్కరు కూడా ఇల్లు ఇవ్వలేదు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్‌లో నిర్మించిన 1250 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నప్పటికీ అందులో మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారు నివాసం ఉంటున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మల్లన్న సాగర్ కాలనీ వారు ఉండడంతో ఏ ఒక్క పేదకు ఇంతవరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కలేదని మండిపడుతున్నారు. పేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా, అధికార బృందం ఇంటింటి సర్వే చేసి 3,500 మందిని గుర్తించింది. ఇందులో సగం మాత్రమే మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ లో కేవలం 1250 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు. ఎన్నికల ముందు హడావుడిగా డ్రా పద్ధతిలో 11 వందల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినప్పటికీ వారికి కూడా ఇంకా అందజేయలేదు. ఇందులో మరో 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి అందజేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కని వారు 1500 మంది ఉండగా, దరఖాస్తు చేసుకున్న వారు మరో 4000 మంది పైగా ఉన్నారు. వీరందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలంటే లేదా 120 గజాల స్థలం ఇవ్వాలంటే 20 ఎకరాల స్థలం కావాలని అధికారులు అంచనా వేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో అనేక ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. 20 ఎకరాల వరకు సేకరించి మిగతా వారికి స్థలం ఇచ్చి ప్రభుత్వ స్కీం మూడు లక్షల అమలు చేయాలని పేదలు కోరుతున్నారు. ఏడు సంవత్సరాలుగా ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగడంతో పాటు ధర్నాలు రాస్తారోకోలు వినతిపత్రాలు అందిస్తూనే ఉన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ దృష్టి పెట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని పేదలు కోరుతున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే ఉద్యమం చేస్తామని డబుల్ బెడ్ రూమ్ సాధన సమితి సభ్యులు అన్నారు. రెండు నెలలుగా పేదలు చేస్తున్న ఉద్యమానికి సాధన సమితి సంఘీభావం ప్రకటించింది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కాకుండా స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. గజ్వేల్ పట్టణంలో ని సంగాపూర్‌లో నిర్మించిన 2016లో 1250 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించినప్పటికీ అందులో మల్లన్న సాగర్ నిర్వాసితులను అధికారులు నివాసం ఉంచారు. ప్రస్తుతం వారికి ప్లాట్లు కేటాయించినప్పటికీ ఖాళీ చేయడం లేదు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కింద గ్రామాలను, భూములను కోల్పోయినట్లు అయినా ప్రభుత్వం ప్యాకేజీ ఇవ్వలేక పోతుంది. ఎన్నికల ముందు ఆర్డీఓ కార్యాలయం ముట్టడించారు. తమకు రావలసిన ప్యాకేజీ ఇచ్చినప్పుడే ఇండ్లు ఖాళీ చేస్తామన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలి: ఎల్లయ్య, సీపీఎం నాయకులు

నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గంలోని ఇండ్లు లేనివారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. స్థలం ఉంటే ఐదు లక్షలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఐదు లక్షలకు ఇల్లు కాదు మరో ఐదు లక్షలు పెంచాలని విజ్ఞప్తి. గజ్వేల్ పట్టణంలో సుమారు 7000 మంది నిరుపేదలు ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీరిని గుర్తించి ఆదుకోవాలి.



ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి



నవతెలంగాణ-నంగునూరు

ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్య సిబ్బంది వెల్లడించారు. మంగళవారం నంగునూరు మండలంలోని సిద్దన్నపేట గ్రామంలో ఎన్సీడీ క్యాంపులో బీపీ, షుగర్, చెక్ చేసి టాబ్లెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి, ఏఎన్ఎం సరస్వతి, నాయకులు వంగర మల్లారెడ్డి, కత్తుల శంకర్ రెడ్డి, ఆశా వర్కర్లు చంద్రకళ, మమత, తదితరులు పాల్గొన్నారు


కేసీఆర్ ఆరోగ్యంగా కోలుకోవాలని పూజలు



నవతెలంగాణ-గజ్వేల్

మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ఆరోగ్యంగా కోలుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ రజిత గౌడ్ అన్నారు. మంగళవారం పలు దేవాలయాల్లో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షామీర్పేట కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది సంవత్సరాలు తెలంగాణ అభివృద్ధికి గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసిన కేసీఆర్ ఆరోగ్యంగా ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆమె చెప్పారు. ప్రజలకు కేసీఆర్ సేవలు ఎంతో అవసరమని ఆమె అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎంతో అభివృద్ధి చెందిందని ఆమె అన్నారు. పది సంవత్సరాలు కోట్లాది రూపాలు కేటాయించి గజ్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధి చేశారన్నారు.

నూతన ఓటరు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి 2024 జనవరి జనవరి 1లోగా ధరఖాస్తు చేసుకోసుకోవాలని మర్కుక్ తహసీల్దార్ చంద్ర శేఖర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకుని భవిష్యత్తును మార్చుకోవా లన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అవకాశాన్ని అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

14న మండల సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 14న నంగునూరు మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. గురువారం జరిగే సమావేశానికి నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు సమయానికి హాజరు కావాలని కోరారు. మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని ఆదేశించారు. సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరయ్యే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజలు విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గజ్వేల్ సిఐ 2 రంగాకృష్ణ అన్నారు. మంగళవారం ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో చట్టాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, నిర్మూలన గురించి, మానవ అక్రమ రవాణా నిర్మూలన, గుడ్ టచ్, బాడ్ టచ్,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించామన్నారు. చదువు మనిషి మనుగడకు చాలా ముఖ్యమని, చదువు ఉంటే ఎక్కడైనా ఎలానైనా బతకొచ్చని సూచించారు. ఒక లక్ష్యాన్ని నెరవేర్చుట గురించి చదువుకోవాలని తెలిపారు. అందరు కలిసిమెలిసి ఉండాలన్నారు. ఒకరికొకరు చదువులో సహాయం చేసుకోవలన్నారు. ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు. ఎవరు బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె తప్పకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు సైబర్ నేరాలకు గురికావద్దన్నారు.తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దన్నారు.విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 87126673443 కాల్ చేయాలన్నారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఈ వయసులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని చదువుకోవాలని, మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని చదువు ఉంటే ఎక్కడైనా బతుకచ్చని తెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శారద, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు, ఏఎస్ఐ, కానిస్టేబుళ్ల రామచంద్రారెడ్డి, మహేష్, మహిళా కానిస్టేబుళ్ల శ్యామల, లావణ్య, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



14న జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలు

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 14న సిద్దిపేట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో దివ్యాంగుల జిల్లాస్థాయి క్రీడోత్సవాలు నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నామని జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సిద్దిపేట జిల్లా అధికారి రామ్ గోపాల్ రెడ్డి తెలి పారు. అంధ, బధిర, శారీరక, మానసిక దివ్యాంగులకు రన్నింగ్, షాట్ పుట్, చెస్, జావలిన్ త్రో, క్యారంలలో జూనియర్ (10 సం. నుండి 16 సం. వరకు), సీనియర్ (17 సం. నుండి 35 సం.) కేటగిరీలలో కీడోత్సవాలు ఉంటాయన్నారు. దివ్యాంగులు ఏజ్ ప్రూఫ్ (వయసు నిర్ధారణ), ఆధార్, సదరం వైకల్య ధ్రువీకరణ పత్రాలతో 14న సిద్దిపేటలోని డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 9 గంటల వరకు హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

ఓటర్ జాబితా రూపొందించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఓటర్ జాబితా 2024లో భాగంగా స్పష్టంగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఆర్డీవోల రమేష్ బాబు, ఎలక్షన్ డి టి శ్రీనివాస్ సమీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులను అభినందించారు. ఓటరు జాబితా సవరణ 2024లో భాగంగా ఆయా జిల్లాలలో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకుగాను ఫారం 6 ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని తెలిపారు. సవరణలు, మార్పుల కొరకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని,



మరణించిన వారి వివరాలు తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీచేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ స్థాయి అధికారులతో ప్రతి ఇంటికి వెళ్లి దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాల ప్రదేశాల మార్పులు, వివాదాలతో కూడిన సమస్యాత్మక కేంద్రాల వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. ఓటరు జాబితా రూపొందించడంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకోవాలని, 1500 మంది ఓటర్ల సంఖ్య దాటినచోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనల నివేదిక అందించాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వెంకటరత్నం మిరుదొడ్డి నుండి లింగుపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన సూచిక బోర్డును ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు గాయపడిన వెంకటరత్నంను సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.



బీఆర్ఎస్ భ్రమ నుండి బయటికి రావాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ వస్తే కనీసం మర్యాద పాటించరా
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేటలో పర్యటించినప్పుడు కనీసం వచ్చి కలవాలన్న కనీస మర్యాద పాటించలేదని, ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లు అధికారులు భ్రమలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ దాసరి రాజు మండిపడ్డారు. మంగళవారం పట్టణంలో వారు మాట్లాడుతూ 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు తీర్పును ఇచ్చారని అన్నారు. అధికారులు ఆ విషయాన్ని మరిచిపోయి ఇంకా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నట్లుగా వ్యవహరించడం మానుకోవాలని సూచించారు. కొందరు అధికారులు టీఆర్ఎస్ కార్యకర్తల్లాగా పని చేశారని, ఇకనైనా ప్రభుత్వ అధికారులుగా పని చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వస్తే జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు వచ్చి కలిసారని, పోలీసు అధికారులు మాత్రం ఇంతవరకు కలవకపోవడం బాధాకరమన్నారు. పెద్ద పెద్ద చదువులు చదవడం గొప్పకాదని , కనీసం మర్యాదలు పాటించడం కూడా నేర్చుకోవాలని, దాని వల్ల మన సంస్కృతి, సంప్రదాయాలు పాటించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఓర్వలేని అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించకుంటే దయచేసి జిల్లా నుంచి బదిలీ చేసుకోవాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు మజార్ మలిక్, పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రశాద్, అయ్యుబ్, ఫాయాజ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన పంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు



నవతెలంగాణ కొండపాక

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాదులో గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాగల లక్ష్మన్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, పలు ప్రాంతాల నుంచి వచ్చిన కారోబార్ బిల్ కలెక్టర్లు ఉన్నారు.

విద్యారంగ సమస్యను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలో ఉన్న పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్సు అందజేయాలని, విద్యా రంగ సమస్యను ఈ ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ కోరారు. మంగళవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో జూనియర్ కళాశాల, సమీకృత హాస్టల్ సోషల్ వెల్ఫేర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, మండలానికి ఒక డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యను పూర్తిగా పరిష్కరించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు , జూనియర్ కళాశాల లెక్చరర్ పోస్టులు, ఎంఈఓ పోస్టులను భర్తీ చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.

ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణంపై గందరగోళంలో రైతులు

- ఫైనల్ కాలేదంటున్న అధికారులు
- సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి, ఏన్సాన్పల్లి మీదుగా సిరిసిల్ల నుంచి సూర్యాపేట వరకు ఫోర్‌లైన్ రోడ్డు పనులు ప్రారంభం కానున్న సమాచారంతో ఏ గ్రామాల మీదుగా ఏ సర్వే నెంబర్ నుంచి వెళ్తోందోనని గందరగోళంలో ఉన్నామని ఆయా గ్రామాలకు చెందిన రైతులు తెలిపారు. మంగళవారం సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడుతూ 'ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి ఎక్కడి నుండి వెళ్తాయి. తాము డైలమాలో ఉన్నాం' అని చెప్పారు. ఈ విషయమై సంబంధిత రోడ్డు నిర్మాణ అధికారులను, నేషనల్ హైవే అధికారులను వివరణ కోరగా సిరిసిల్ల నుంచి సూర్యాపేట వరకు రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి సిద్దిపేట అర్బన్ మండలంలోని బూరుగుపల్లి, ఏన్సాన్పల్లి గ్రామాల పరిధిలో భూ సేకరణకు ఇంకా ఎలాంటి ఫైనల్ నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ప్రస్తుతానికి ఫోర్‌లైన్ రోడ్డు ఏ గ్రామాల మీదుగా వెళుతుంది? ఏ సర్వే నెంబర్ నుండి వెళ్తుందో? పూర్తిస్థాయిలో నిర్ధారణ కాలేదని తెలిపారు. రైతులు ఇప్పుడప్పుడే ఎలాంటి గందరగోళానికి గురి కావద్దని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతానికి రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఇంకా ఎలాంటి



గైడ్లైన్స్ రాలేదని, అప్పుడే ఆయోమయానికి గురికావద్దని అధికారులు చెబుతున్నారు.

ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొంటి రవి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ అధ్యాపకునిగా పని చేస్తున్న తనను ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గొంటి రవిని ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు బరిగల నారాయణ మంగళవారం నియమించారు. ఈ సంద ర్భంగా గొంటి రవి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగు ణంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ పాలకవర్గ సమావేశం



నవతెలంగాణ-చేర్యాల

మున్సిపల్ పాలకవర్గ సమావేశం చేర్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బోరు మోటార్ల రిపేరు, వార్తాపత్రికల ప్రకటనల బిల్లుల చెల్లింపు, పారిశుద్ధ్య వాహనాల రిపేర్లకు సంబంధించిన పలు అంశాలపై సమావేశం తీర్మానం చేసినట్లు కమిషనర్ జి. రాజేంద్ర కుమార్ తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం,మంగోలు చంటి,ఆడెపు నరేందర్, జుబేదా ఖాతున్, ఉడుముల ఇన్నమ్మ, తుమ్మలపల్లి లీలా, ము స్త్యాల తార, సందుల సురేష్, పచ్చిమడ్ల సతీష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఆరోగ్య రెడ్డి, నాగేశ్వరరావు తోపాటు అధికారులు పాల్గొన్నారు.

మినీ అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు చేయాలి

- జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ

నవతెలంగాణ- సిద్దిపేట

పంచాయతీలు అయిన చోట మినీ అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు చేయాలని, మినీ అంగన్వాడీ సెంటర్లు మూతపడిన చోట ఎందుకు మూతపడినవనే కారణాలను సీడీపీవో విచారణ చేసి వాటిని అవసరమైన చోట ఏర్పాటు చేసే విధంగా చూడాలని జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ డి డబ్ల్యూ ఓను ఆదేశించారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం 5వ, 6వ, 7వ స్థాయిసంఘ సమావేశాలు జెడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో చదివే పిల్లలకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పోషకాహారం సమపాళ్లలో అందించాలని సూచించారు. సిద్దిపేటలో మహిళా ప్రాంగణం కొత్తగా నిర్మించుకొని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. స్థానిక మహిళలకు అన్ని రంగాలలో శిక్షణ తరగతులు ఇచ్చే విధంగా చూడాలన్నారు. అందులో సిబ్బందిని తొందరగా కేటాయించాలని కోరారు. ఎరుకలవారికి మండల హెడ్ క్వార్టర్ నుండి మూడు కిలోమీటర్ల దూరంలో పందుల పెంపకానికి సంబంధించిన పథకాన్ని అమలయ్యేలా చూడాలన్నారు. బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చలికాలంలో స్వెటర్స్ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాస్టల్ ఫెసిలిటీ కల్పించడం ద్వారా చదువుకునే పిల్లల సంఖ్య ఘనంగా పెరుగుతుందన్నారు. అలా ఏర్పాటు చేసేలా గవర్నమెంట్‌కు ప్రపోజల్ పంపాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ద్వారా జరిగే పనులన్నీ తొందరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ శాఖ వారిని ఆదేశించారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద నిలిచిపోయిన పనులన్నీ వెంటనే పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలలో కరెంటు వైర్లు కిందికి వేలాడుతూ ఉన్నాయని, వాటిని సరి చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. గ్రామాలలో నీటికి కొరత లేకుండా మిషన్ భగీరథ శాఖ వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయాని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా



నీరు ప్రతి ఇంటికి చేరేలా చర్య తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశాలలో జిల్లా ప్రాదేశిక నియోజక వర్గసభ్యులు రణం జ్యోతి, కనగండ్ల కవిత తిరుపతి, సిలివేరు సిద్దప్ప, భుక్య మంగ, కడతల రవీందర్ రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీం, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు



నవతెలంగాణ-రాయపోల్

జూదం ఆడితే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని బేగంపేట ఎస్సై అరుణ్ కుమార్ అన్నారు. రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో జూదం ఆడుతున్న స్థావరాలపై మెరుపు దాడిలు చేసి పలువురు జూదరులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్కల్ గ్రామం రాంచందర్ గౌడ్, ఇంటి వాకిట్లో ఆరుగురు వ్యక్తులు కలిసి జూదం ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ అరుణ్ సిబ్బందితో వెళ్లి రైడ్ చేసి ఆరు మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.1,200 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించామన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఫామ్ హౌస్‌లలో, ఇళ్లల్లో లేదా బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100కు సమాచారం అందించాలని సూచించారు. నిందితులను అరెస్టు చేశామన్నారు.

సంపత్‌రెడ్డి మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటు

నవతెలంగాణ-మద్దూరు

జనగామ జడ్పీ చైర్మన్ జనగామ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాకాల సంపత్‌రెడ్డి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కోసం సంపత్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో ఏర్పాటు చేసిన పాగాల సంపత్ రెడ్డి సంతాప సభకు బీఆర్ఎస్ శ్రేణులు హాజరై నివాళులర్పించాలని కోరారు.

కేసీఆర్ సేవా దళం మండల అధ్యక్షుడిగా ప్రసాద్



నవతెలంగాణ-రాయపోల్

కేసీఆర్ సేవా దళం మండల నూతన అధ్యక్షులుగా రాయపోల్ మండలం రామారం గ్రామానికి చెందిన మారగౌని ప్రసాద్‌గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ రాయపోల్ మండల్ కెసిఆర్ సేవాదళం నూతన అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు ఆర్టిఐ కమిషనర్ అమీర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, సహకరించిన పార్టీ పెద్దలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపా రు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజల మధ్యకు రావాలని కోరారు. రాయపోల్ మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం చేయడంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన జుబేర్ పాషా



నవతెలంగాణ-ములుగు

మాజీ సీఎం కేసీఆర్‌ను జుబేర్‌పాషా కలిసి ఆరోగ్యం విషయాలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం తెలంగాణ టీఆర్ఎస్ మాజీ రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా హైదరాబాదులో కేసీఆర్‌ను కలిసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి సేవలందించడంలో కేసీఆర్ తర్వాతనే ఎవరైనా అని అన్నారు.

కవ్వంపల్లిని కలిసిన ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు



నవతెలంగాణ-బెజ్జంకి

మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన కవ్వంపల్లి సత్యనారాయణను మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండలాధ్యక్షుడు బండిపల్లి నరేశ్,జక్కం రవీందర్,మండలోజు రవీంద్ర చారి,చెప్యాల రాజు, గంధం అంజనేయులు, లింగాల శంకర్, ఎడ్ల నరేశ్, కొరుకొప్పుల రంజిత్, ఉప్పునీటి రాజ్ కుమార్, దిలీపు, కృష్ణ పాల్గొన్నారు.

యశోద ఆసుపత్రికి భారీగా కార్యకర్తలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రావును చూసేందుకు వేలాదిమంది తరలి వెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి వద్ద ఉద్రికత పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, మాజీ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని మున్సిపల్ పాలకవర్గం, ఎంపీపీ, జడ్పీటీసీలు, సర్పంచులు మాజీ సర్పంచులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యశోద ఆసుపత్రికి ప్రత్యేక వాహనాల ద్వారా తరలి వెళ్లారు. ట్రాఫిక్ రాకపోకలు ఇబ్బందులు కావడంతో ఉద్రిక్తత పరిస్థితి అదుపు చేసేందుకు మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గజ్వేల్ నియోజకవర్గం కార్యకర్తలకు, నాయకులకు విజ్ఞప్తి చేశారు, ఆసుపత్రికి రావద్దని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కేసీఆర్ మాట్లాడిన వీడియోను సోషల్ మీడియాలో వివిధ ఛానళ్లకు విడుదల చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు తిరిగి ఇంటికి వెళ్లాలని, ఇబ్బంది కలిగించవద్దని కేసీఆర్ కోరారు. కార్యకర్తలు ఆసుపత్రికి వస్తే ఇన్ఫెక్షన్ వస్తుందని వైద్యులు చెప్పినట్లు వీడియో ద్వారా కేసీఆర్ చెప్పారు. వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు ఆందోళన చెందొద్దని, కేసీఆర్ త్వరలోనే గజ్వేల్ నియోజకవర్గానికి వస్తారని, ఆరోగ్యం కుదుటపడగానే నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కేసీఆర్ మరో 10 రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు.



కేపీఆర్ సేవాదళ్, సీఎస్సీ సౌజన్యంతో ఉచిత వైద్య పరీక్షలు



నవ తెలంగాణ -దుబ్బాక

పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డు ఆఫీసులో కేపీఆర్ సేవాదళ్, సీఎస్సీ హెల్త్ కేర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య పరీక్ష కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 180 మందికి రక్త పరీక్షలు నిర్వహించారని, రిపోర్టుల ప్రకారం వారందరికీ వైద్య సేవలు అందించడం జరుగుతుందని కౌన్సిలర్ బాలకృష్ణ గౌడ్ తెలిపారు. 7, 8, 9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాల కృష్ణ గౌడ్, బత్తుల స్వామి, కో ఆప్షన్ సభ్యురాలు పెంటమ్మ, బీఆర్ఎస్ నాయకులు పోసరిగల్ల రాజు, కొన్నేటి సుధాకర్ పలువురు పాల్గొన్నారు.

బీసీ బాలుర గురుకుల పాఠశాల మంజూరు చేయాలి

- మంత్రికి వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గానికి మహాత్మా జ్యోతిరావు పూలే(బీసీ సంక్షేమ) బాలుర గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హుస్నాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి హుస్నాబాద్‌లోని సంక్షేమ గురుకుల పాఠశాలల గురించి వివరించి, హుస్నాబాద్ బీసీ బాలుర గురుకుల పాఠశాల లేకపోవడం వల్ల విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి అక్కడ నచ్చక మధ్యలో చదువు ఆపేస్తున్నారని, 4 జిల్లాలకు కేంద్రంగా ఉన్న హుస్నాబాద్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల తీసుకొస్తే ఇక్కడి విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారని జనార్ధన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేల్పుల



ప్రసన్నకుమార్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్ముల భాస్కర్, గణేష్ పాల్గొన్నారు.

ఎంపీ సీటును మోదీకి బహుమతిగా ఇస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంటు సీటును ప్రధానమంత్రి మోడీకి బహుమానంగా ఇస్తామని గజ్వేల్ పట్టణ బీజేపీ సీనియర్ నాయకుడు గురువారెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ 2019లో సాధించిన 24 వేల ఓట్ల నుంచి 66 వేల ఓట్లకు పైగా పెరిగిందన్నారు. గత నాలుగైదు సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశామన్నారు. నిరుపేదలు, నిరుద్యోగులకు అండగా నిలిచామన్నారు. పార్టీలో చేరిన కొత్తవారితో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కూడిక్యాల రాములు, బిజెపి టౌన్ అధ్యక్షులు మధుసూదన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ యాదవ్, బిజెపి ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్, బిజెపి టౌన్ ప్రధాన కార్యదర్శి పెద్యాల శ్రీనివాస్, బిజెపి టౌన్ ఉపాధ్యక్షులు మైస విజయ్, బిజెపి టౌన్ కార్యదర్శి నాయిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై ప్రజాభిమానం వెలకట్టలేనిది

- మున్సిపల్ చైర్మన్ నేతిచిన్న రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్

మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్‌పై ప్రజాభిమానం వెల కట్టలేనిదని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిని దేశ చిత్రపటంలో కేసీఆర్ నిలిపినట్లు తెలిపారు. కేసీఆర్ లేనిలోటు రాష్ట్రంలో కనిపిస్తుందని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ప్రజా తీర్పును కేసీఆర్ గౌరవించారని చెప్పారు. కేసీఆర్ త్వరగా కోలుకొని గజ్వేల్ నియోజకవర్గానికి మున్సిపల్ కేంద్రానికి వస్తారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. అందుకే గజ్వేల్ ప్రజలు మూడోసారి పట్టం కట్టినట్లు చెప్పారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా రానున్న ఐదు సంవత్సరాలు మరింత అభివృద్ధి చేస్తారన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మద్దూరు



శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, జెడ్పిటిసి మల్లేశం, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మీ కిషన్ రెడ్డి, అర్చన శివకుమార్, మరికంటి వరలక్ష్మి కనకయ్య, విద్యా రాణి శ్రీధర్, రహీముద్దీన్, ఉప్పల మెట్టయ్య, గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిల్ సభ్యులు నరసింహులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.